# सहकार संरक्षण समिति
# సహకార సంరక్షణ సమితి
# Co-operative Movement Protection Council
STATE CONVENING COMMITTEE, TELANGANA STATE

**'Sahakara Nilayam'**, 8-6-363/87/14P, Manikanta Colony, Old Bowenpally, Secunderabad - 500 011. TS.
e-mail: coopmovementprotectioncouncil@gmail.com Cell: 9248591934



Sambharapu Bhoomaiah
Convener


Date: ........................

To,
**శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు గారు,**
గౌరవ ముఖ్యమంత్రి,
తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్.

ఆర్యా!

**విషయము: సమైక్య రాష్ట్రంలో విచ్ఛిన్నము చేసిన వ్యవసాయ సహకార వ్యవస్థను పునర్‌నిర్మాణమునకు పూనుకోవాలి – తమరి పార్టీ Manifesto లో పొందుపరుచాలి – సహకార సంరక్షణ సమితి విజ్ఞప్తి – గూర్చి.**

**'సహకార సంరక్షణ సమితి'** సహకార విధానాలపై విశ్వాసము, నిబద్ధత కల్గిన వ్యక్తులకు, సహకార వేత్తలకు, నాయకులకు ఇది ఒక వేదిక. రాష్ట్రంలో, దేశంలో సహకార భావన సహకార ఉద్యమ ప్రయోజనాల సంరక్షణకు కృషి చేస్తున్నది. అధికారులు, అనధికారులు వ్యక్తులుగా ఈ ఉద్యమ సంరక్షణలో భాగస్వాములవుతున్నారు.

సహకార ఆర్థిక విధానానికి భారత రాజ్యాంగము స్పష్టంగా రక్షణ కల్పించింది. ఆర్టికల్ 39 (సి) మరియు ఆర్టికల్ 43 ల ద్వారా సహకార విధానమును గ్రామీణ వ్యవస్థలో అమలుచేయాలని ఆదేశించింది. మన పంచవర్ష ప్రణాళికలో 1. ప్రైవేటు సెక్టార్, 2. ప్రభుత్వ సెక్టార్ మరియు 3. కో–ఆపరేటివ్ సెక్టార్‌గా భారత ఆర్థిక వ్యవస్థను విభజించి, వాటి అభివృద్ధికి, మౌళిక సదుపాయ కల్పనకు బడ్జెట్ కేటాయింపులు చేస్తూ వస్తున్నది. ఈ విధానము 8వ పంచవర్ష ప్రణాళిక వరకు కొనసాగింది. దాని ఫలితమే గ్రామస్థాయి నుంచి జిల్లా, జిల్లా నుంచి రాష్ట్రం, రాష్ట్రం నుంచి జాతీయస్థాయి వరకు అద్భుతమైన నెట్‌వర్క్ ఏర్పడింది. కాని 9వ పంచవర్ష ప్రణాళిక నుంచి కో–ఆపరేటివ్ సెక్టార్‌ను తొలగించింది కేంద్రప్రభుత్వము. తద్వార ఆర్థిక కేటాయింపులు లేకపోవము వలన సహకార వ్యవస్థ ఉద్దేశ్యపూర్వకముగా నిర్వీర్యము చేయబడినది.

మార్కెట్ ఎకానమి అమలు నేపథ్యంలో భారతదేశములో ఆంధ్రప్రదేశ్‌లోనే అతి ఉత్సాహముతో అనేక చర్యలు తీసుకోబడినాయి. దానిలో భాగంగా, రైతును పెట్టుబడిదారు గడపలోకి నెట్టడానికి వీలుగా సహకార వ్యవస్థ నిర్వీర్యము చేసినారు. రైతు సభ్యులుగా గల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు (Primary Agriculture Co-op. Society - PACS) పునర్‌వ్యవస్థీకరణ పేరుతో 2, 3 గ్రామాలతోగల 1 PACS ను మండలానికి ఒక సంఘముగా కుదించారు. తద్వార సంఘాలు రైతుకు దూరంగా నెట్టివేయబడ్డాయి. బలవంతంగా వ్యవసాయ పరపతికి ఇతర సంస్థల వద్దకు, వ్యక్తుల వద్దకు ఈడ్చుకువచ్చింది ప్రభుత్వం. పునర్‌వ్యవస్థీకరణకు పూర్వము రైతు రుణ అవసరాలలో సహకార వ్యవస్థ

*Contd....2*

63%, మిగతా 37% ను వాణిజ్యబ్యాంకులు, ఇతర సంస్థలు ఇచ్చేవి. పునర్వ్యవస్థీకరణ వలన నేడు రైతు రుణ అవసరాలలో తెలంగాణలో సహకారసంఘాలు 15% కూడా ఇవ్వలేకపోతున్నాయి.

ఇప్పుడు మన స్వరాష్ట్రం ఏర్పాటు అయింది. తెలంగాణలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను, పునర్ నిర్మించాల్సి ఉండాల్సింది. కాని కొత్త జిల్లాల ఏర్పాటు వలన ఆ క్రమము ప్రారంభముకాలేదు. ఇప్పుడు 31 జిల్లాలు ఏర్పాటు ప్రక్రియ పూర్తిఅయింది. జోనల్ వ్యవస్థ ఏర్పాటుతో యిది స్పష్టమైనది.

## వ్యవసాయ సహకార వ్యవస్థ పునర్నిర్మాణం:

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు రైతుల, చేతివృత్తిదారుల సంస్థలు, వారికి అందుబాటులో ఉంటేనే వారు సంఘకార్యకలాపాలలో చురుకుగా పాల్గొంటారు. సంఘము తమదిగా భావిస్తారు. సమైక్య రాష్ట్రంలో వారికి సంఘానికి దూరంగా నెట్టివేయబడిన చర్యను సరిదిద్దడము అనివార్యము. అందుకు 'వ్యవసాయ సహకార వ్యవస్థ పునర్ నిర్మాణము' చేయాల్సి ఉంది. ఈ పునర్ నిర్మాణంలో రెండు భాగాలు. 1. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఏర్పాటు, 2. జిల్లా కేంద్ర సహకార బ్యాంకుల ఏర్పాటు.

### 1. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఏర్పాటు:

భారతదేశంలో అభివృద్ధి చెందుచున్న రాష్ట్రాలలో ప్రాథమిక వ్యవసాయ సంఘాల పరిధిలు గమనించండి.

| నెం. | రాష్ట్రము | మొత్తం గ్రామాలు | సంఘాలు | సంఘమునకు–గ్రామాల నిష్పత్తి |
|---|---|---|---|---|
| 1. | గుజరాత్ | 18026 | 7361 | 2:1 |
| 2. | మహారాష్ట్ర | 43864 | 20326 | 2:1 |
| 3. | పంజాబ్ | 6988 | 4190 | 2:1 |
| 4. | తమిళనాడు | 15273 | 4589 | 3:1 |
| 5. | తెలంగాణ | 8684 | 907 | 10:1 |
| కాని ఆంధ్రప్రదేశ్‌లోని జిల్లాలను గమనించండి. | | | | |
| 1. | తూర్పుగోదావరి | 1317 | 296 | 4:1 |
| 2. | పశ్చిమగోదావరి | 895 | 232 | 4:1 |
| 3. | కృష్ణ | 942 | 394 | 2:1 |
| 4. | గుంటూరు | 751 | 220 | 3:1 |

**Present Status:**

- తెలంగాణలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు – 907
- పాత గ్రామ పంచాయతీలు సుమారు 8684
- సరాసరి 10 గ్రామపంచాయతీలకు 1 PACS ఉంది.
- ప్రభుత్వ డేటా ప్రకారము తెలంగాణలో 2000 నుండి 10,000 పైన జనాభాగల గ్రామాలు 3846 ఉన్నాయి.

*Contd....3*

**పునర్నిర్మాణం ద్వారా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ఈవిధంగా చేయవలసి ఉంది.**

- 4 గ్రామాలకు ఒక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘము (PACS) ఏర్పాటుచేయడం.
- అనగా తెలంగాణలో కనీసంగా 2171 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ఏర్పాటు కావాల్సి ఉంది.
- అంటే (2171–907) 1264 PACS అదనంగా ఏర్పాటుకావాలి.

**ఆర్థిక వనరులు ఎలా?**

- వైద్యనాథన్ కమిటీ ద్వారా వచ్చిన నిధులు ప్రతి సంఘాని (PACS) కి 20 నుండి 30 లక్షల వరకు ఉన్నాయి. ఇవి DCCB, జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో డిపాజిట్స్‌గా ఉన్నాయి. ఈ మొత్తాన్ని కొత్తగా ఏర్పాటుకానున్న PACS లో వారి సభ్యుల నిష్పత్తిలో ఆ సంఘానికి వాటాధనముగా ఏర్పాటు చేసుకోవచ్చు. ఈ వాటాధనమును తిరిగి DCCB లోనే ఉంచాల్సి ఉండడము వలన, DCCB ఆర్థిక పరిస్థితి ఏమి మారదు.

- SAO రుణాలపై వడ్డీ రాయితీల మొత్తాలు రాష్ట్రప్రభుత్వం, నాబార్డ్ నుండి రావాల్సి ఉంది. ప్రతి సంఘానికి PACS కు రూ. 15 నుండి రూ. 25 లక్షల వరకు రావాల్సి ఉంది. ఆ సభ్యుల నిష్పత్తిలో ఆ కొత్త PACS కు ఆ మొత్తమును వాటాధనముగా మార్చుకోవచ్చు.

- తెలంగాణలో 907 ప్రాథమిక సంఘాల వాటాధనము 9 జిల్లా బ్యాంకులలో రూ. 52268 లక్షలు ఉంది. ఈ వాటాధనము కూడా వారి సభ్యుల నిష్పత్తిలో కొత్త సంఘాల వాటాధనముగా మారుతుంది.

పై అంశాల పరిశీలన ద్వారా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పునర్ నిర్మాణము ద్వారా ఏర్పడే 2171 సంఘాలకు వాటాధనము సమీకరణలో ఎటువంటి ఆర్థిక ప్రతిబంధకాలు లేవని అర్థమవుతుంది.

**2. జిల్లా కేంద్ర సహకార బ్యాంకుల DCCB ల ఏర్పాటు:**

పూర్వము తెలంగాణలోని 9 జిల్లాకేంద్ర సహకార బ్యాంకులను, ఇప్పటి 30 జిల్లా కేంద్ర సహకార బ్యాంకులు (Dist. Co-op. Central Bank - DCCB) గా ఏర్పాటుచేయవలసి ఉంది. తెలంగాణ రాష్ట్రం తీవ్రగతిన అభివృద్ధి చెందుతున్న రాష్ట్రము. గ్రామీణ ఆర్థికవ్యవస్థ అభివృద్ధిపథంలో ఉంది. కాబట్టి రైతులకు, చేతివృత్తిదారులకు వారి ఆర్థిక ప్రగతిలో పోటీపడి జిల్లా సహకార బ్యాంకులు ముందుండాల్సి ఉంది. PACS, HWCS, DCMS ఇప్పుడే అభివృద్ధి దశలో ఉన్న మత్స్యసహకార సంఘాలు, గొర్రెల పెంపకం దారుల సహకార సంఘాలు, పాల ఉత్పత్తిదారుల సంఘాల వ్యాపార అభివృద్ధిలో DCCB లు భాగస్వామి కావాల్సి ఉంది. కాబట్టి 30 జిల్లా కేంద్ర సహకార బ్యాంకుల ఏర్పాటు అవశ్యకత ఉంది.

- ఇప్పటి 9 DCCB ల వాటాధనము మొత్తము రూ. 52268.8 లక్షలు.
- కొత్తగా ఏర్పాటు కాబోయే PACS ద్వారా అదనంగా సుమారు రూ. 3600 లక్షలు సమకూరవచ్చు.
- అనగా పై రెండు పద్దుల ద్వారా మొత్తము రూ. 55868.8 లక్షలు. ఈ 30 DCCB ల వాటాధనముగా ఉంటుంది.
- అనగా కొత్తగా ఏర్పాటు కాబోయే DCCB కి మూలధనముగా రూ. 1862 లక్షలు సరాసరి ఉంటుంది.
- ఏర్పాటుకాబోయే ఒక్కొక్క DCCB కి రాష్ట్ర ప్రభుత్వము కనీసంగా రూ. 10 కోట్లు తన వాటాధనముగా ఆర్థిక సహాయము చేయడం ద్వారా, బ్యాంకు కార్యకలాపాలు నిరాఘాటంగా సాగుతాయి.

*Contd....4*

**<u>వ్యవసాయ సహకార వ్యవస్థల పునర్‌నిర్మాణం ద్వారా లాభాలు:</u>**

1. రైతు, చేతివృత్తిదారుల ముంగిట్లోకి సంఘం వస్తుంది. సభ్యుడు సంఘం తనదిగా భావించి సంఘ నిర్వహణలో చురుకుగా పాల్గొంటాడు.
2. కనీసంగా 2171 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ఏర్పడతాయి.
3. 30 జిల్లా కేంద్ర సహకార బ్యాంకులు ఏర్పాటు అవుతాయి.
4. 30 జిల్లా సహకార మార్కెటింగ్ సంఘాలు ఏర్పాడుతాయి.
5. 4,5 వేలమందికి ఉద్యోగాలు ఏర్పాటు అవుతాయి. ఈ భారం ప్రభుత్వంపై ఉండదు.
6. రైతులు, చేతివృత్తిదారులు తమకు అర్హత ఉన్నమేరకు పూర్తిస్థాయిలో రుణం పొందగలుగుతాడు.

**<u>Bylaws లో మార్చుకోవాల్సిన అంశాలు:</u>**

1. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలోని ప్రతి సభ్యుడు విధిగా కనీస మొత్తములో త్రిఫ్ట్ (THRIFT) ను జమచేయాలి.
2. వ్యక్తిగత రుణ పరిమితి (IMBP) ని రూ. 3 లక్షలకు పెంచుకోవాలి.
3. విధిగా Thrift మరియు Share Capital పై 6% వడ్డీని సభ్యునికి చెల్లించాలి. (PACS, DCCB మరియు TSCABలు)

పై అంశాలను పరిశీలించి, రైతులు, చేతివృత్తిదారుల ప్రయోజనాల దృష్ట్యా, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను, ఇతర రాష్ట్రాలలో ఉన్న మాదిరిగా ఏర్పాటుచేసుకొనుటకుగాను, వాటిని రైతు ముంగిట్లోకి తేవడానికిగాను తమరి పార్టి మేనిఫెస్టోలో 'వ్యవసాయ సహకార వ్యవస్థ పునర్ నిర్మాణము' చేస్తామని పొందుపరచాలని 'సహకార సంరక్షణ సమితి' తెలంగాణ రాష్ట్ర సమన్వయ కమిటి సవినయముగా తమరికి, తమ రాజకీయ పార్టీకి విజ్ఞప్తి చేస్తున్నాము.

సహకార ఉద్యమ సేవలో

**(సంభారపు భూమయ్య)**
**కన్వీనర్**
**సహకార సంరక్షణ సమితి**